# చందర్ గెలుపు కోసం పాదయాత్ర



పాదయాత్ర దీక్షపరులకు పూలమాల వేస్తున్న విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్

జ్యోతినగర్/యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 8: రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మరోసారి శాసన సభ్యుడిగా విజయం సాధించాలని బీఆర్ఎస్ విద్యార్థి యువజన నాయకులు బుధవారం పాదయాత్ర చేపట్టారు. ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో పార్టీ అనుబంధ విద్యార్థి , యువజన సంఘాల నాయకులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. మహిళా నాయకులు మంగళహారతులిచారు. బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు జెండాను ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఎన్టీపీసీ నుంచి బయలుదేరిన పాదయాత్ర గోదావరిఖనిలోని ప్రధాన వీధుగా మీదుగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆది వరాహ స్వామి ఆలయానికి చేరుకుంది. కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సీఎం కావాలని, ఎమ్మెల్యేగా చందర్ మరోమారు విజయం సాధించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడారు. ఆది వరాహ స్వామి ఆశీస్సులతో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌తో పాటు రామగుండం ఎమ్మెల్యేగా చందర్ విజయం సాధిస్తారన్నారు. రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందనున్నట్లు వివరించారు. ఇక్కడ నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్, ఎన్టీపీసీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెప్యాల రామారావు, కార్పొరేటర్లు రమణారెడ్డి, శ్రీనివాస్, కృష్ణవేణి, నాయకులు తానిపర్తి గోపాల్‌రావు, బుర్ర శంకర్ గౌడ్, వీరాలాల్, ఈదునూరి పర్వతాలు, మల్లేశం, యువత దొమ్మేటి వాసు జడ్సన్, ఇరుగురాల శ్రావణ్, ఈదునూరి అశోక్, మేకల అబ్బాస్, చింటు, నిట్టూరి రాజు, మధు, గాండ్ల సునీల్, సంతోశ్, రాకేశ్‌కుమార్,దండు పవన్, అనిల్, గఫూర్, సారయ్య నాయక్, మధూకర్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, తోట హరిశ్, విష్ణుసాయి, శ్రీధర్ ఉన్నారు.

### కాలనీలో ఘన స్వాగతం

బీఆర్ఎస్ యువజన విభాగం చేపట్టిన పాదయాత్ర సాయంత్ర కాలనీకి చేరుకోగా, బీఆర్ఎస్ దాని అనుబంధ విభాగాల నాయకులు వివేకానంద చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర చేపట్టిన యువజన విభాగం నాయకుడు యువరాజ్, బొగ్గుల సాయి, హరీష్, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నారాయణ దాస్‌మారుతి, ఎల్కపల్లి రవిలకు పార్టీ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, యూత్ అధ్యక్షుడు సారయ్య, విద్యార్థి విభాగం పులిరాకేష్ పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి చందర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. చందర్‌ను గెలిపిస్తే రామగుండం నియోజక వర్గాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు విజయచంద్రశేఖర్, కార్పొరేటర్లు బాదే అంజలీదేవీ, మందల కిషన్ రెడ్డి,నాచగోని దశరథమ్‌గౌడ్, కోండ్ర స్టాలిన్ గౌడ్, గూడెల్లి రాంచందర్, ఎంఏ గౌస్‌పాషా, ఎరవెల్లి గోపాల్‌రావు, దాసరి బాలరాజు,దాసరి శ్రీనివాస్, బేతది చంద్రయ్య, కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న నాయకులు



ప్రచారం చేస్తున్న నాయకులు

# నామినేషన్ ఆశీర్వాద సభకు తరలిరండి

కోల్‌సిటీ, నవంబర్ 8: రామగుండం నియోజక వర్గం మరింత చెందాలంటే కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని 13వ డివిజన్ కార్పొరేటర్ రాకం లత దామోదర్ అన్నారు. డివిజన్ పరిధిలోని విఠల్ నగర్‌లో గడప గడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రచారం చేపట్టారు. సౌభాగ్యలక్ష్మి స్కీం కింద ప్రతి పేద మహిళకు నెలకు రూ.3వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, అన్నపూర్ణ పథకం కింద తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం, కేసీఆర్ బీమా ఇంటింటికి ధీమా అనే పథకంతో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్, పెన్షన్ రూ.5016 లాంటి కొత్త పథకాలు అమలు కావాలంటే ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. గురువారం రామగుండం బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి గా కోరుకంటి చందర్ నామినేషన్ ఆశీర్వాద సభకు సకల జనులు భారీగా తరలిరావాలని కోరారు. నాయకులు నీరటి శ్రీనివాస్, అల్లి కొంరయ్య, బొజ్జ శ్రీనివాస్, రెంటాల రవీందర్, సతీశ్, అజయ్, శ్రీరామ్, గణేశ్, మానస, స్రవంతి, కవిత, రాజేశ్వరి, పుష్ప, వినోద, బాలమ్మ, లక్ష్మి, గంగమ్మ, పద్మ, మమత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు



నినాదాలు చేస్తున్న మహిళా విభాగం నాయకురాళ్లు

పాలకుర్తి, నవంబర్8ఎ: కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు, సంపూర్ణ తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా ముందుకుసాగాలంటే రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, మిషన్‌భగీరథ ఇంటింటికీ తాగునీరు, సింగరేణి కార్మికులకు మెరుగైన వేతనాలు, కార్పొరేషన్ రోడ్లు, ఐటీ పార్కులు ఏర్పాటు చేసుకున్నామని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేసిఆర్ నాయకత్వంతోనే సాధ్యమన్నారు. గడిచిన దశాబ్దకాలం క్రితం తెలంగాణ పల్లెల్లో సాగునీరు, తాగునీరు లేక ఇబ్బందులు పడ్డామని, నేడు పల్లెలు ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నయాన్నారు. గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటిచందర్ నామినేషన్‌కు అధికసంఖ్యలో నాయకులు, కార్యర్తలు, మహిళకార్యకర్తలు హాజరుకావాలని కోరారు. కర్నాటకలో ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన ఒక్క హామి కూడ నేరవేర్చడం లేదని, కర్నాటక ప్రజలు మోసపోయినట్లు చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు మోసపోకుడదన్నారు. సమావేశంలో ఎంపీపీ వ్యాళ్ల అనసూయరాంరెడ్డి, సర్పంచ్‌లు కొప్పు పుష్పలత రాజేశం, పున్నంశారదసాగర్, ఎంపీటీసీలు పస్కులనాగలక్ష్మీభాస్కర్, బండారిశ్రీవాణికిరణ్, కో ఆప్షన్ సర్పంచ్ మండలపార్టీ అధ్యక్షుడు ఇంజపూరినవీన్‌కుమార్, వ్యాళ్ల రాంరెడ్డి కో ఆప్షన్ సర్వర్‌పాషా పాల్గొన్నారు.



మట్టి ప్రమిదలు మహిళలకు అందజేస్తున్న నగర పాలక డిప్యూటీ కమిషనర్

# కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి

కోల్‌సిటీ, నవంబర్ 8: కాలుష్య రహితంగా, లేకుండా దీపావళి వేడుకలు జరుపుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు సూచించారు. స్వచ్ఛ దివాళి– శుభ దివాళి ప్రచార కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మట్టి ప్రమిదల్లోనే దీపాలు వెలిగించాలన్నారు. దీపాలను పోలి ఉండే ప్లాస్టిక్ ప్రమిదలు ఉపయోగించవద్దని, కాలుష్య కారకమైన టపాసులు కాల్చవద్దని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్లీన్, గ్రీన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ దివాళి జరుపుకునే అందరినీ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్‌మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సీఓలు శ్వేత, ఊర్మిళ, ప్రియదర్శిని, స్వప్న, ఆర్పీలు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 8: రామగుండం నుంచి మల్యాలపల్లికి వెళ్లే దారిలో బుధవారం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను రామగుండం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. రూ. 8వేల ఖరీదు చేసే 55 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆటోను సీజ్ చేశారు. నిందితుడు నాయిని సతీశ్ రామగుండంలోని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి మల్యాలపల్లిలోని ఇంటికి అనుమతి లేకుండా తరలిస్తుండగా పట్టుకుని అరెస్ట్ చేసి కేసుమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సుంకరి రమేశ్ తెలిపారు. నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ ఎస్ఐ శారద, సిబ్బంది ఖధీర్, ప్రసాద్, రాజ్‌కుమార్ ఉన్నారు.

## జనగామలో మధుమేహ నిర్ధారణ శిబిరం



వైద్య పరీక్షలు చేస్తునన సిబ్బంది

కోల్‌సిటీ, నవంబర్ 8: రామగుండం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధి జనగామ గ్రామంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంకు ఆ డివిజన్ కార్పొరేటర్ జనగామ కవిత సరోజని హాజరై తమ గ్రామస్థుల సంక్షేమం కోరి ఈ శిబిరం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు గ్రామ ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్లబ్ అధ్యక్షురాలు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత లయన్ తానిపర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ బేకరీ పదార్థాలను గణనీయంగా తగ్గించాలని, భౌతిక వ్యాయామం, రోజూ 45 ని.లు వేగవంతమైన నడక సాధన చేయడం వల్ల షుగర్ వ్యాధిని పూర్తిగా దూరం చేయవచ్చని సూచించారు. వయసుతో నిమిత్తం లేకుండా అతివేగంగా విస్తరిస్తున్న మధుమేహ వ్యాధిని స్వీయ జాగ్రత్తల వల్లనే అరికట్టవచ్చని సూచించారు. రోజూ ఉదయం వాకింగ్ చేయడం అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెక్రెటరీ కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, లయన్ గోపాల్ రావు, లయన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సర్పంచ్‌కు అరుదైన అవకాశం

పాలకుర్తి, నవంబర్8: మంథనిలో బీఆర్ఎస్ బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హెలికాప్టర్ వద్ద స్వాగతం పలుకడం సంతోషంగా ఉందని పాలకుర్తి మండలం భామ్లనాయక్‌తండా సర్పంచ్ బదావత్‌రాజు నాయక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికేందుకు అవకాశం కల్పించిన జడ్పీచైర్మన్ పుట్టమధుకు కృతజ్ఞతలు తెలిపారు. తండాలను పంచాయతీలుగా చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు. భామ్లనాయక్‌తండా ఉత్తమ జీపీగా నిలిచిందని, 100 శాతం మిషన్‌భగీరథ నీటితో ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని తెలిపారు.



సీఎంకు స్వాగతం పలుకుతున్న సర్పంచ్